38 మంది కవుల అల్లిక

# జడ పద్యాలు శతకం



సంకల్పం-సంకలనం:
బ్నిం

ప్రచురణ:
అభిజ్ఞ పబ్లికేషన్స్

గుండా వెంకట సుబ్బ సహదేవుడు
వాహెద్ అబ్దుల్
బొడ్డు శంకరయ్య
భళ్లమూడి శంకర ప్రసాద్
చంద్రమౌళి సూర్యనారాయణ
డా. మాడుగుల అనిల్‌కుమార్
గోలి హనుమచ్ఛాస్త్రి
కార్టూనిస్ట్ ఎం.ఎస్.రామకృష్ణ
ఓరుగంటి సుబ్రహ్మణ్యచక్రవర్తి
నల్లాన్ చక్రవర్తుల కిరణ్
సుసర్ల నాగజ్యోతి
ఈడూరి శ్రీనివాస్
ఆకుండి నిష్ఠల శైలజ
పంతుల గోపాలకృష్ణ
పుల్లెల శ్యాం సుందర్
పిరాట్ల వెంకట శివరామకృష్ణ ప్రసాద్
డా. రావి రంగారావు
రాంభట్ల వెంకటరాయ శర్మ
రావు తల్లాప్రగడ
సుదర్శన్ కుస్మా
సిరాశ్రీ
పంతుల సీతాపతిరావు
మద్దాళి శ్రీనివాస్
శ్రీనివాస భరద్వాజ కిశోర్
టేకుమళ్ల వెంకటప్పయ్య
కన్నెగంటి వెంకటయ్య
ఓలేటి శ్రీనివాస భాను
ఉమా పోచంపల్లి
డా. లక్ష్మీ రాఘవ
జ్యోతి వలబోజు
బి.యం.పి. సింగ్
రాధశ్రీ
రామారావు ద్రోణంరాజు
డా.అక్కిరాజు సుందర రామకృష్ణ
గరిమెళ్ళ గోపాలకృష్ణ
సావిత్రి
సుజాత
బ్నిం

# జడ పజ్యాలు శతకం

JADA PAJYALU Satakam

తయారీ తేదీ :
**'బ్నిం' బర్త్ డే, అక్టోబర్ 28, 2014.**
రాసినది :
**'బ్నిం'తో కలిసి 38 మంది కవులు**
సంకల్పం, సంకలనం :
**'బ్నిం'**
అక్షరాలు కూర్చింది :
**గరిమెళ్ళ గోపాలకృష్ణ**
పేజీలు తీర్చింది :
'హాస్యానందం' **రాము**
వెల :
**రూ. 65/-**
**మూడు.. ఆపైన కొంటే.. ఒక్కోటి రూ.51/-**
విదేశాలకైతే : **5 డాలర్లు**
e.book:
**కినిగె డాట్ కామ్** (kinige.com )
అచ్చేసినది :
**'సత్య భారత్' చిక్కడపల్లి, హైదరాబాద్,**
**సెల్ : 9666676141**
ప్రతులకు :
**'అక్షజ్ఞ' పబ్లికేషన్స్,ఇంటి నెం:- 18-364,**
**ఫ్లాట్ నెం: 202, సాయికృప హోమ్స్, స్ట్రీట్ నెం: 5,**
**మల్లికార్జున నగర్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్ - 47.**
**'బ్నిం',**
**12-11-448, వారాసిగుడ,**
**సికింద్రాబాద్-500061**
**ఫోన్: నెం: 8341450673**
email: bnim4u@gmail.com

# బ్నిం మాట

ఒక సరదా ఆలోచన... సీరియస్‌గా ముదిరి 37 మంది స్వయం 'ప్ర'భావుకుల్ని నాతో ప్రయాణింప చేయటానికి నేను పడ్డ శ్రమే ఈ పుస్తకం! 37 మంది'శతకకర్త'లని సమ్మానించిన ఆనందమే ఈ పుస్తకం !!

**"తెలుగు సాహిత్య చరిత్రలో అక్షరాలా అ-పూర్వం !! ఈ నా విలక్షణ ప్రయోగాన్ని హర్షించిన కవులకి కీర్తి మకుటాలు ".**

ఈ శతకం లోని పజ్యాలు ...అలా జనం మధ్యలోకి వెళ్లి ఏ అమ్మాయైనా జడ కత్తిరించే సాహసం చేసినపుడు... ఎవరో ఒకరు, ఈ జడ శతకంలో తమకిష్టమైన కవి రాసిన పజ్యాన్ని 'కోట్' చేసి... జడ గొప్పతనం తెలిపి ఆలోచింప చేస్తారేమోనని... పెద్ద ఆశతో...ఇలా 'కవికూటమి'ని ఏర్పాటు చేసాను.

కానీ చాలామంది సత్యభామ జడో, ఈశ్వరుడి జటో వర్ణించడానికి, ప్రస్తుతించటానికి ఈ వేదిక వాడారు. ఈ-భావసారూప్యం ఉంటుందనే భయమేసే 5 పజ్యాలు పంపితే...అలా పొంతన, పోలికలేని పజ్యాలు రెండో మూడో ఎంపిక చేయొచ్చు అనుకున్నా. ఐతే యతిగణప్రాసాదులు విషయంలో కాంప్రమైజ్ అవక పోవడం మూలంగా... ఒకేలాంటి భావ ప్రకటనలని ఎంపిక చేయక తప్పలేదు. పైగా కవులంతా పదేపదే తమ పద్యాలని తామే మార్చుకుంటూ, సవరణలు చేసుకుంటూ, మళ్ళీ కాదనుకుంటూ మహెూత్సాహంగా, మహా సరదాగా... విజృంభించారు. అలాంటపుడే 'వ్యయ ప్రయాసల'నే జంట పదం గుర్తొచ్చింది. కానీ... ఈ అనుభవానందం బావుందనిపిస్తోంది.

మొదట్లో పజ్య సవరణల ప్రయత్నంలో...నిరంకుశత్వం హర్షణీయం కాదనిపించి, కవిస్వేచ్ఛని కాపాడే సంకల్పంతో ఇప్పుడు ఈ సంకలనం చేసాను.

కానీ... సరళ వ్యావహారిక, లలిత, పద బంధాలని యతిగణప్రాసా నియమాలతో వ్యంగ విమర్శనాత్మక పద్ధతిలో సామాజిక సంస్కరణావ గాహనతో, శోభిల్లాలని భావించాను. దానివల్ల 'పద్యం' అంటే భయపడి పారిపోతున్న నవయువత 'పజ్యం' సినిమా పాటంత సులువుగా వినేసి – నేర్చేసి... నలుగురులోనూ మన పజ్యంతో బంతులాడతారని భావించాను.

అయితే...చాలామంది మణిప్రవాళాలకి కూడా మొహమాట పడ్డారు.

అయినా... ఈ సత్సాంగత్యం వల్ల నేను కొంత సంస్కారాన్ని సంపాదించుకున్నా.

థాంక్యూ వన్నండాల్ కృతికర్తలూ !! -బ్నిం



1. శ్రీ కరుని సత్య కొంగున
నే కారణమున బిగించె నెరుగన్ దరమా ?
తా కులికెడు భంగిమలో
నో కరమున నిన్ను బట్టి హొయలొలుక 'జడా'! (గుం.స)

2. కోరిన కోర్కెలు దీరగ
గారాముగ పతిని బట్టు గాలమ్మగుచున్,
దారికి రానని నిక్కిన
సోరముగా దెబ్బ లాడు చౌలకోల 'జడా' ! (గుం.స)

3. మోహిని సుధ బంచెడు కో
లాహలమున నీ సొగసరి లాస్యము శివునే
యూహల్లో తేల్చి చెలగి
మోహమ్మున ముంచలేదె మురిపాల 'జడా' ! (గుం.స)

4. తరుణీ మణి 'జడ' నూపితె
ధరణియె ఊగొచ్చు మగని ధైర్యం జారున్
పొరబాటున జడ లాగకు
జరజర మని ఊడి విగ్గు జారితె కష్టం ! (వాహెద్)

5. పొడుగు 'జడ'ను చూసి మురిసి
వడివడిగా పెళ్లి వరకు వస్తావ్ కానీ
కడకా నెల సంపాదన
జడనూనెకు చాలక నువు చస్తావ్ బాసూ! (వాహెద్)







6. బారెడు 'జడ'తో నతివలు
మూరెడు పొడవైన మల్లె పూలు ముడిచియున్
తీరుగ ముస్తాబై శృం
గారముగా చీర గట్టి కనిపింతురుగా !　　(బొ.శం)

7. 'జడ'యను చర్నా కోలా
జడిపించుచు భర్త నెపుడు సరసముతోడన్
విడువక నదుపున బెట్టెడు
పడతుల పెత్తనము జూడవచ్చును వసుధన్ !　(బొ.శం)

8. సడి చేయని భంగిమతో
నొడలుప్పొంగగ నిలబడి యొద్దిక తోడన్
'జడ' సౌందర్యము జూపుచు
పడవేతురు ముగ్గులోన పతులను జాణల్ !　(బొ.శం)

9. 'జడ' శతకమ్మును చదివిన
పడతియు కడు భక్తి వేడె భర్తను-"దయతో
వడి తెండు నొక్క సవరము
జడ రక్తిని వేసుకొనెద సరసుడవేగా" !　(భ.శం.ప్ర)

10. పిన్నకు రెండు 'జడ'లునూ
మిన్నగ నోపును పడుచుకు మెండుగ నొకటీ
వన్నెగ వాల్జడ, పూజడ
కన్నెకునందము సొగసుయు కానగ నెంతో!　(భ.శం.ప్ర)

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Jada+Pajyalu**

*  *  *